RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 335 పేజీలు - 04 వెల - 05/- శనివారం17 ఆగష్టు 2024



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


## పారిశ్రామికాభివృద్ధి కోసం

# కృషి చేస్తాం.!

- టాస్క్ ఫోర్స్ చైర్మన్ గా సీఎం చంద్రబాబు, కో చైర్మన్ గా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.
- సీఎం చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ.
- సిఐఐ ప్రతినిధులతో ను ముఖ్యమంత్రి సమావేశం.
- అమరావతిలో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం.
- ఇంటర్నేషన్ లా స్కూలు ఏర్పాటుపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో చర్చ.




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 16:
రాష్ట్రానికి పెట్టుబడుల సాధనకు, వేగవంతమైన పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకు సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థల ఏర్పాటుకు చంద్రబాబు చర్చలు జరిపారు. ఇందులో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ - విజన్ 2047 రూపకల్పనపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఈ టాస్క్ ఫోర్స్ లో దేశంలో పేరున్న పారిశ్రామికవేత్తలు, బిజినెస్ సెక్టార్ ప్రముఖులు, ఆయా రంగాల్లో నిపుణులు ఉండదనున్నారు. ఈ టాస్క్ ఫోర్స్ కు ముఖ్యమంత్రి చైర్మన్ గా, ప్రముఖ వ్యాపార సంస్థ అయిన టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్ గా వ్యవహరించనున్నారు. శుక్రవారం సచివాలయంలో టాటా చైర్మన్ తో భేటీ సందర్భంగా ఈ అంశంపై చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.


మిగతా 2లో


## ఈ నెల 27న ఏపీ కేబినెట్ సమావేశం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 16:
అమరావతిలోని సచివాలయంలో ఈ నెల 27వ తేదీన మంత్రి మండలి సమావేశం జరగనుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో కాగిత రహిత కేబినెట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగిత రహిత కేబినెట్‌లో భాగంగా మంత్రులకు ఐప్యాడ్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇకపై క్యాబినెట్ సమావేశాలు ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లోనే జరుగుతాయని సీఎం చంద్రబాబు గత క్యాబినెట్‌లో మంత్రులకు తెలిపారు. 2017లోనూ సీఎంగా చంద్రబాబు కాగిత రహిత క్యాబినెట్ సమావేశాలకు శ్రీకారం చుట్టారు. నేడు ఈ సమావేశం పేపర్ రహితంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు సర్క్యూలర్ జారీ చేశారు. ట్యాబ్ ద్వారా కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో టెక్నాలజీకి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తారనే విషయం తెలిసిందే. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం.

## ఇస్రో ఎస్ ఎస్ ఎల్ వి డి3

# ప్రయోగం విజయవంతం..!

-శ్రీహరికోట షార్‌లో జరిగిన ఎస్‌ఎస్‌ఎల్‌వీ-డీ3 ప్రయోగం విజయవంతమైంది.

-మొత్తం 17 నిమిషాలపాటు ప్రయోగం సాగింది.

-ప్రయోగం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలకు ఇస్రో చైర్మన్ సోమనాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

-ఈవోఎస్-08ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టినట్లు ప్రకటించారు



ఆంధ్ర ప్రగతి శ్రీహరికోట ఆగస్టు 16:
తిరుపతి జిల్లా శ్రీహరికోట షార్ నుంచి ఎస్‌ఎస్‌ఎల్‌వీ-డీ3 నింగిలోకి దూసుకెళ్లింది. ఇస్రో చేపట్టిన ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ఈ మేరకు శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 17 నిమిషాలపాటు ప్రయోగం కొనసాగింది.
పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలను ఈవోఎస్-08 పర్యవేక్షించనుంది. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లో చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో పేర్కొంది.

# నిన్న అమ్మను ఈరోజు నాన్నను తలుచుకున్నా..!

-ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.


-హిందూపురంలో అన్న క్యాంటీన్లను ప్రారంభించిన బాలకృష్ణ.

-ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు అమలు చేస్తున్నారని కితాబు.

-హిందూపురంను జిల్లా కేంద్రం చేయాలని వ్యాఖ్య.



ఆంధ్ర ప్రగతి హిందూపురం ఆగస్టు 16:
హిందూపురం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎనలేని అభిమానం ఉందని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. ఆ అభిమానంతోనే ఇక్కడ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూపురంను జిల్లా కేంద్రంగా చేయాలని సీఎంను కోరుతామని తెలిపారు. జిల్లాకు సత్యసాయి పేరును అలాగే ఉంచి... జిల్లా కేంద్రంగా హిందూపురంను చేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తామని చెప్పారు. సత్యసాయి జిల్లా హిందూపురంలో రెండు చోట్ల అన్న క్యాంటీన్లను శుక్రవారం బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తిరిగి టీడీపీ అధికారంలోకి రావడం, అన్న క్యాంటీన్లను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలయ్య చెప్పారు. పేదలకు మూడు పూటలా కడుపునిండా భోజనం అందించాలనే అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని బసవతారకం ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగురవేసి అమ్మను తలుచుకున్నానని... ఈ రోజు అన్న క్యాంటీన్లను ప్రారంభించి నాన్నను తలుచుకున్నానని చెప్పారు.




2లో


# ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స.!

## చట్టాలను ఉల్లంఘించే వారిపై

# సంధించే అస్త్రమే రెడ్ బుక్.!

-'రెడ్ బుక్' పై మరోసారి క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్.

ఆంధ్ర ప్రగతి మంగళగిరి ఆగస్టు 16:
ఏపీలో నారా లోకేశ్ 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోందని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సంఘటనలే అందుకు కారణమని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు.
"రెడ్ బుక్ లో నేను ఏం చెప్పాను? ఓసారి పరిశీలించుకోండి. రెడ్ బుక్ గురించి ఇవాళ నేను చాలా క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. నా ప్రతి ప్రసంగం గమనించండి. ఎవరైతే చట్టాలు ఉల్లంఘించి కార్యకర్తలను, ప్రజలను ఇబ్బంది పెట్టారో వాళ్లని నేను వదిలిపెట్టను అని స్పష్టంగా చెప్పాను. మరోసారి చెబుతున్నాను...




మిగతా 2లో


## ఆడుదాం ఆంధ్రలో

# అవినీతి..

రోజా,ధర్మాన కృష్ణదాస్ పై విచారణకు ఆదేశం.!


2లో




## పారిశ్రామికాభివృద్ధి కోసం కృషి చేస్తాం.!

(మొదటి పేజి తరువాయి)

ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై చర్చించారు. ప్రత్యేకమైన విజన్ ద్వారా 2047 నాటికి ఎపిని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విజన్ ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోంది. దీనిలో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ పనిచేస్తుంది. విశాఖలో టీసీఎస్ డెవల్మెంట్ సెంటర్ ఏర్పాటు, రాష్ట్రంలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణ తో పాటు పలు అంశాలపై టాటా గ్రూప్ చైర్మన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోన్న సోలార్ పవర్, టెలీకమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపైనా టాటా గ్రూప్ చైర్మన్ తో సీఎం చంద్రబాబు చర్చించారు. అనంతరం సీఐఐ బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం అయింది. సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ అధ్యక్షతన వచ్చిన సిఐఐ ప్రతినిధి బృందంతో సిఎం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు తాము తెస్తున్న నూతన పారిశ్రామిక విధానంపై సీఐఐ ప్రతినిధులతో సీఎం చర్చించారు. అమరావతిలో సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటేటివ్ నెస్ సంస్థ ఏర్పాటుకు ఈ సిఐఐ ముందుకు వచ్చింది. అమరావతిలో సిఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఆన్ కాంపిటేటివ్ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. దీనిలో టాటా గ్రూప్ భాగస్వామి కానుంది. అనంతరం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సిఎంను కలిశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా, కౌన్సిల్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అమరావతిలో ఇంటర్నేషన్ లా స్కూలు ఏర్పాటుపై సీఎంతో చర్చించారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది.

## ఆడుదాం ఆంధ్రలో అవినీతి..

### రోజా,ధర్మాన కృష్ణదాస్ పై విచారణకు ఆదేశం.!




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 16:
ఆడుదాం ఆంధ్ర పేరుతో వైఎస్సార్?సీపీ మాజీ మంత్రులు రోజా, ధర్మాన కృష్ణదాస్ చేసిన అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశించింది. ఆడుదాం ఆంధ్ర పేరుతో రోజా అవినీతికి పాల్పడ్డారని ఆటపాట్య సంస్థ సీఈఓ ప్రసాద్ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ప్రసాద్ ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ జరపాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది.ప్రజాధనంతో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో అధికార వైఎస్సార్సీపీ నేతలు అరాచకంగా వ్యవహరించారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకంటూ ప్రగల్భాలు పలికారు. కానీ ప్రతిభావంతులను పక్కన పెట్టి ఎవరు ఆడాలి, ఎక్కడ ఆడాలి, ఎవరిని విజేతలుగా ప్రకటించాలనే విషయాలను ఆ పార్టీ నేతలే నిర్ణయించారు. క్రీడా స్ఫూర్తి, క్రీడా నిబంధనలు లేవు. శాప్, ఇతర అధికార యంత్రాంగమంతా ప్రేక్షక పాత్ర వహించగా అధికార పార్టీ నేతలు అడ్డగోలుగా ఆడుదాం ఆంధ్రాను రాజకీయ ప్రచార కార్యక్రమంగా ఉపయోగించుకున్నారు. దాదాపు 150 కోట్ల ప్రజాధనంతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.

## చట్టాలను ఉల్లంఘించే వారిపై సంధించే అస్త్రమే రెడ్ బుక్.!

(మొదటి పేజి తరువాయి)

చట్టాలు ఉల్లంఘించినవాళ్లను వదిలిపెట్టను అని చెప్పాను.
జోగి రమేశ్ గారి అబ్బాయి ఏం చేశాడో ప్రజలు తెలుసుకోవాలి. అగ్రిగోల్డ్ భూముల పత్రాలు తీసుకుని, నకిలీ పత్రాలు సృష్టించి, అతడి పేరు మీద బదిలీ చేసుకుని, ఆ భూములను అమ్మేశాడు. అగ్రిగోల్డ్ బాధితులు చాలామంది ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. వారికి రావాల్సిన డబ్బులు ఇంకా అందలేదు. అగ్రిగోల్డ్ భూములకు నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూములు అమ్మేసి డబ్బులు సంపాదించాడు... అతడిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోకూడదా? రేపు మద్యం వ్యవహారంలోనూ చర్యలు తీసుకుంటాం, ఇసుక దందాల్లోనూ చర్యలు తీసుకుంటాం. అడ్డగోలుగా ప్రజలు భూములు దోచేస్తే మేం పట్టించుకోకూడదా?
ఆ రోజు నేను ఊరూరా రెడ్ బుక్ గురించి మాట్లాడాను, ఎవరైతే చట్టాలు ఉల్లంఘించారో వారిని నేను వదిలిపెట్టే ప్రశ్నే ఉండదు అని ప్రజలకు హామీ ఇచ్చాను. ప్రజలకు రెడ్ బుక్ చూపించి మరీ చెప్పాను అందుకే ప్రజలు మాకు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. రెడ్ బుక్ వల్లే మేం గెలిచామని చెప్పడంలేదు అందరి కృషి వల్ల గెలిచాం అందులో రెడ్ బుక్ కూడా ఒక భాగం.నేను వెళ్లిన ప్రతి నియోజకవర్గంలో గెలిచాం. అక్కడ నేను ప్రతి సభలో రెడ్ బుక్ చూపించాను. ఎవరైతే తప్పు చేశారో వారిని వదిలిపెట్టవద్దని ప్రజలు కూడా స్పష్టంగా మాకు తీర్పు ఇచ్చారు" అని నారా లోకేశ్ వివరించారు

## .కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సి ఆర్ బాటిల్ తో సీఎంచంద్రబాబు భేటీ.!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 16:సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులపై కేంద్ర మంత్రితో చర్చించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పలువురు ఎంపీలు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స.!

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం ఆగస్టు 16:



ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బొత్సకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. దీంతో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే కాస్త ఎమ్మెల్సీ బొత్స అయ్యారు.! ధ్రువీకరణ పత్రం తీసుకున్నాక మీడియాతో మాట్లాడిన బొత్స ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.
ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం
ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏకగ్రీవం కావడం చాలా సంతోషంగా ఉందని బొత్స చెప్పుకొచ్చారు. 'నాకు బీఫామ్ ఇచ్చిన మా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు. ఎన్నిక ఏకగ్రీవం కావడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. శ్రావణ శుక్రవారం మంచి రోజు.. రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను. విశాఖపట్నం జిల్లా అభివృద్ధి కూడా ఇలాగే అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తాను' అని బొత్స మీడియాకు వెల్లడించారు. కాగా.. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరాతి ఘోరంగా పరాజయం పాలైన తర్వాత జరిగిన తొలి ఎన్నిక ఇదే.. ఇందులో వైసీపీ గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి.
ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సమక్షంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి స్వతంత్ర్య అభ్యర్థి షేక్ షఫీ, వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ తరపున ఆయన ప్రతినిధులు హాజరయ్యారు. అన్ని పత్రాలు ఉండడంతో రెండు నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంది. స్వతంత్ర్య అభ్యర్థి షేక్ షఫీ తాను నామినేషన్ ఉపసంహరించుకున్నట్టు బుధవారమే పత్రాలు దాఖలు చేశారు. దీంతో వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఒక్కరే బరిలో ఉన్నట్టు అయ్యింది. అయినప్పటికీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాతే అధికారికంగా బొత్స సత్యనారాయణ ఎన్నికను ప్రకటించాల్సి ఉంది. దీంతో శుక్రవారం నాడు సాయంత్రం అధికారిక ప్రకటన వచ్చేసింది. కాగా.. ఎన్నిక ఏకగ్రీవం కావడంతో ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాత కోడ్ తొలగిపోనున్నది. ఈ విషయాన్ని రిటర్నింగ్ అధికారి మయూర్ అశోక్ వెల్లడించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కూటమి నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే.

## సర్దార్ అని పిలిపించుకున్న గొప్ప నాయకుడు గౌతు లచ్చన్న.!

### -తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు .

ఆంధ్ర ప్రగతి విజయవాడ రూరల్, ఆగస్టు16:
స్వాతంత్ర్యం రాకముందు వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి లచ్చన్న గారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశంలో వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి అని, రైతులసంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో ఎన్నో ఉద్యమాలు నడిపిన మహోన్నత నేత సర్దార్ గౌతు లచ్చన్న గారన్నారు. గౌతు లచ్చన్న కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే ఆయనకు సర్దార్ అనే పేరు వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ



రాజకీయ కెరటమని, ఆయన జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో తనదైన పాత్ర పోషించి సర్దార్‌గా పేరుగాంచిన గౌతు లచ్చన్న తదనంతర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పదవులను సైతం త్యాగం చేశారు. తన రాజకీయ గురువు ఎన్‌జి రంగా కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారు అని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం నిరంతరాయంగా శ్రమించారు. ఉప్పు సత్యాగ్రహంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయన భాగస్వాములై నాయకత్వం వహించారు అన్నారు. ఉద్యమాలకు ఉత్తరాంధ్రలో ఉదయించే సూర్యుడని, బడుగు బలహీన, హరిజన, గిరిజన కుటుంబాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు రైతు గిట్టుబాటు ధరల కోసం అలుపెరగని పోరాటం చేసారన్నారు. శ్రీకాకుళం ప్రాంతంలో కులం మతం అని కాకుండా అన్ని వర్గాల ప్రజలు లచ్చన్న గారి కుటుంబ సభ్యులను ఆదరిస్తున్నారు అన్నారు. అన్ని ప్రాంతాలలో ఈ నాయకులను ఆప్యాయంగా పిలిచే విధంగా పేరు తెచ్చుకున్న మహనీయులు అన్నారు. ఆ మహనీయులను తలుచుకుని ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

## వైద్యులపై దాడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

### ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారాన్ని హెచ్ఓడీలకు




ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 16: :వైద్యులపై, వైద్య సిబ్బందిపై దాడులు, ఇతర ఘటనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైద్యులు, ఇతర సిబ్బందిపై దాడి జరిగితే హెచ్ఓడీ వెంటనే స్పందించాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశించింది. ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం హెచ్ఓడీకి అప్పగించింది. దాడి జరిగిన 6 గంటల్లోపు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తన ఆ పేర్కొంది. విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. కోల్ కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం ఘటన నేపథ్యంలో... తమ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ డాక్టర్లు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ స్పందించారు. రోగులు, వారి బంధువులు డాక్టర్లపైనా, ఇతర వైద్య సిబ్బందిపైనా భౌతిక దాడులు చేస్తుండడం, అసభ్యకరంగా తిట్టడం వంటి ఘటనలు దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో కేంద్రం ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారాన్ని హెచ్ఓడీలకు అప్పగించిందని గోయల్ వివరించారు. ఈ మేరకు దేశంలోని అన్ని మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.



## రెడ్ బుక్ కు కౌంటర్ గా.. జగన్ మరో బుక్ రెడీ.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 16: ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ పై ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమను ఇబ్బంది పెట్టిన నాయకులు, అధికారుల పేర్లను రెడ్ బుక్ లో మంత్రి నారా లోకేష్ చేర్చారు.ఇప్పుడు దాని అమలు జరుగుతోంది అంటూ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పలువురు మాజీ మంత్రులను టార్గెట్ చేసి సిఐడీ, ఏసీబీ సహా పలు విచారణ సంస్థలు దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యంగా కూడా ఇప్పుడు ప్రభుత్వం విచారణకు రంగం సిద్ధం చేస్తోంది. తమను ఇబ్బంది పెట్టిన జగన్ ను ఎలా అయినా ఇబ్బంది పెట్టాల్సిందే అంటూ ఇప్పుడు పట్టుదలగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వాధినేతలు. దీనితో రెడ్ బుక్ పై జాతీయ స్థాయిలో చర్చ మొదలయింది. ఈ తరుణంలో రెడ్ బుక్ కి కౌంటర్ గా మరో బుక్ ని ప్రవేశ పెట్టేందుకు వైసీపీ సిద్ధమవుతోంది. గత ప్రభుత్వ హాయంలో టిడిపి నేతలు ఇబ్బందులు పాలు చేసిన ,ప్రజాప్రతినిధులు, అధికారుల పేర్లను రెడ్ బుక్ లో నమోదు చేసిన లోకేష్%ా% ఇప్పుడు ఓపెన్ చేయడంతో ఇప్పుడు టిడిపి కౌంటర్ గా గుడ్ బుక్ ను వైసీపీ మొదలుపెడుతోంది. స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తనని కలవడానికి వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో రెడ్ బుక్ పై చర్చ జరిగింది. అదే సమయంలో మనం కూడా గుడ్ బుక్ పెడదామని నాయకులకు జగన్ చెప్పారు. ఎవరైతే సక్రమంగా వ్యవహరించారో వారి పేర్లన్నీ నమోదు చేద్దామా అని పార్టీ సీనియర్ నేతలు జగన్ ను అడిగారు. దీనితో చూద్దామంటూ తల ఊపారు జగన్. మరి రెడ్ బుక్ పై ఏ అడుగులు పడతాయో చూడాలి.

# రేనాటి సూర్య చంద్రుల గడ్డపై రెడ్ల ఐక్యతను చాటుదాం

**-అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పట్నం సురేందర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి కోవెలకుంట ఆగస్టు 16:
భారతదేశంలోని రెడ్లను ఐక్యం చేసేందుకు కృషి చేస్తున్నామని, పౌరుషానికి, త్యాగానికి, దానధర్మాలకు రెడ్డి కులం ముందుంటుందని, పార్టీలకు అతీతంగా రెడ్డి జాతిని జాగృతం చేసేందుకు పనిచేస్తున్నామని, రేనాటి సూర్య చంద్రులు పుట్టిన గడ్డ నుంచే రెడ్ల ఐక్యతను చాటుదామని అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ పట్నం సురేందర్ రెడ్డి అన్నారు.
ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ గ్రామంలో రేనాటి సూర్య చంద్రులైనా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అన్నదాత బుడ్డా వెంగళరెడ్డి పురాతన ఇల్లు, గ్రామం, ఊరి వాకిలి, కోట లను అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక బృందం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కార్తీక వనభోజనాల వరకే రెడ్ల సంఘాలు కొన్ని పనిచేస్తున్నాయని వాటిని, రెడ్ల హక్కుల కోసం పనిచేస్తున్న కొన్ని రెడ్ల సంఘాలను కలుపుకొని పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి తీసుకొని వచ్చి రెడ్ల హక్కులు, భవిష్యత్ రెడ్డి జాతిని కాపాడుకునేందుకు అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక పనిచేస్తుందని, అందులో భాగంగా సెప్టెంబర్ 1 వ తేది ఆదివారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడలో అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, రెడ్డి కులబంధువులు అందరూ రాజకీయాలకు అతీతంగా ఈ సమావేశంకు తరలిరావాలని అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక



కన్వీనర్ పట్నం సురేందర్ రెడ్డి కోరారు. ఉయ్యాలవాడలో పాల్గొన్న అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక నాయకులు కో - కన్వీనర్ వేమా భరత్ రెడ్డి, గుంటూరు ఇంచార్జి రామకృష్ణా రెడ్డి, అనంతపురం ఇంచార్జి పి. రామకృష్ణా రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా ఇంచార్జి సుహాసిని తదితరులు ఉన్నారు.

# న్యాయవాది జగదీష్ ఫిర్యాదుతో మమత హోటల్ పై తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు..!





ఆంధ్రప్రగతి నంద్యాల అర్బన్ ఆగస్టు 16:
హైకోర్టు న్యాయవాది దద్దాల జగదీష్ అనే ప్రయాణికుడు తిరుపతికి బస్సులో ప్రయాణిస్తూ రాత్రి భోజనానికి నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఆపడంతో పక్కనే ఉన్న మమతా క్యాంటీన్ కు భోజనం చేయడానికి వెళ్లారు, అయితే ఆ హోటల్లో ఉన్న అపరిశుభ్రత పరిసరాలు నాణ్యతలేని ఆహారం చూసి ఇలాంటి భోజనం ఎలా తినాలంటూ హోటల్ యజమానిని ప్రశ్నించాడు. అనంతరం నంద్యాల డిఎం గంగాధర్ కు కంప్లీట్ చేయడంతో పాటు, ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు కు ఫోన్ చేసి ప్రయాణికుడు జగదీష్ ఫిర్యాదు చేశాడు. తక్షణమే ఫుడ్ సేఫ్టీ అధికారులు ఓరుగంటి వెంకటరాముడు ఆధ్వర్యంలో ఒకబృందం ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న క్యాంటీన్ లో తనిఖీలు నిర్వహించారు. రాత్రి సమయం అయినప్పటికిని వెంటనే చొరవ తీసుకొని ప్రయాణికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే అధికారులుతనిఖీలు చేపట్టారు. తనిఖీలు చేపట్టి క్యాంటిన్లోని పలు ఆహార పదార్థాలను శాంపిల్స్ సేకరించి పరీక్ష నిర్వహణకై హైదరాబాద్ లోని ల్యాబ్ కు పంపించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. తనిఖీలు చేపట్టి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించడంతోపాటు హోటల్ పరిసరాలు అపరిశుభ్రతగా ఉండడంతో క్యాంటీన్ నిర్వాహకులపై చర్యలకు ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందని, తదనుగుణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్యాంటీన్ నిర్వాహకుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరాముడు, ఖాసిం వలి తెలిపారు. అదేవిధంగా గత వారమే క్యాంటీన్ పరీక్షలు అపరిశుభ్రతగా ఉండటంతో డిపిఓ నజీరా సుల్తాన్ క్యాంటీన్ యజమానికి వెయ్యి రూపాయలు జరిమాన విధించినట్లు సమాచారం.

# స్వర్గధామంలో మొక్కలునాటిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ ఆగస్టు 16:
నంద్యాల పట్టణంలోని భీమవరం వెళ్లే దారి లో ఉన్న హిందూ శ్మశాన వాటిక స్వర్గధామం లో బృందావనం , రాశివనం , నక్షత్రవనం అలా 52 రకాల జాతుల , 3600 మొక్కలు నాటడం జరిగిందని నవనిర్మాణ సమితి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు తెలిపారు.
ఈ సందర్భంగా స్వర్గధామం సేవకులు - నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో హిందూ శ్మశాన వాటిక లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాలలో ఉన్న హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తామని ఇక్కడ కావాల్సిన అవసరాలు కచ్చితంగా తీరుస్తామని తెలిపారు . అలాగే మన వాతావరణాన్ని కూడా పచ్చదనంగా ఉంచుకోవడానికి మొక్కలు నాటే



కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ నాటే మొక్కలు ఒక్కొక్క రాశికి ఒక్కొక్క మొక్కను నాటడం జరుగుతుందని ఎవరైతే దహనం చేస్తారో వారి రాశి ప్రకారం ఆ మొక్క దగ్గర వారు పూజలు నిర్వహించుకోవచ్చు అన్నారు అలాగే పండ్ల మొక్కలు, పూల మొక్కలు, తీగ మొక్కలు లాంటివి నాటడం జరుగుతుందని దీనివల్ల శ్మశాన వాటిక పచ్చదనంగా ఉంటుందని తెలిపారు అందరూ శ్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా , డాక్టర్ మధుసూదన్ రావు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రముఖ పారిశ్రామికవేత రాజారామ్ రాజేష్ కొమ్ము హరి తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో బాలికల ఆశ్రమ పాఠశాల నూతన భవనం నిర్మించాలి

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 16:

శ్రీశైలంలో బాలికల ఆశ్రమ పాఠశాల పాత భవనం కావడంతో శిధిలవస్థకు చేరిందని, విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వెంటనే కొత్త భవనంలోకి మార్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కోరారు.
గురువారం విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎస్టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్, వారితోపాటు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్దు నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఇస్లావత్ హనుమంతు నాయక్ లు ప్రిన్సిపాల్ సెక్రెటరీ కన్నబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శ్రీశైలం బాలికల ఆశ్రమ పాఠశాల గురించి వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. నంద్యాల జిల్లా



సున్నిపెంట, ఏ టి శ్రీశైలం బాలికల ఆశ్రమ పాఠశాల పాత భవనం కావడంతో పేక్కులు ఊడి శిథిలావస్థకు చేరింది. సుండి పెంట లో ఉన్న పాత భవనాన్ని రిపేర్ చేయించి సుండి పెంట లో ఉన్న భవనంలోకి బాలికలకు తరలించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తో శంకర్ నాయక్ చర్చించారు. సున్నిపెంట ఏ టి శ్రీశైలం బాలికల ఆశ్రమ పాఠశాల సొంత భవనం లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ బిల్డింగు పెక్కులు ఊడిపోయి శిథిలావస్థకు చేరిందనీ. గతంలో పెను ప్రమాదం కూడా బాలికలకు తప్పిన విషయం అందరికి తెలిసిందే. ఆ పాఠశాలలో 80 మంది విద్యార్థినీలు చదువుతున్నారు. ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్లకు మంత్రులకు ట్రైబల్ డిపార్ట్మెంట్ కమిషనర్ కు లేఖ రాసిన ఇంతవరకు పట్టించుకునే నాధుడే లేరన్నారు. భయాందోళనతో కొంతమంది విద్యార్థినిల తల్లిదండ్రులు ఆ పాఠశాలకు పంపలేక కూలి పనులకు పంపించాల్సి పరిస్థితి వచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎన్నో మార్లు అధికారులకు విన్నవించిన శ్రీశైలం బాలికల ఆశ్రమ పాఠశాల గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఇంతవరకు ఆ పాఠశాలను సందర్శించకపోగా కనీసం బాలికలు ఎలా ఉన్నారు వారి స్థితిగతులు ఏంటి అనే కోణంలో పర్యవేక్షణ లేకపోవడం చాలా బాధాకరం. కావున బాలికల పాఠశాలకు నూతన భవనం ఏర్పాటుచేసి విద్యార్థుల నుండి విద్యను దూరం చేయకుండా అధికారులు పట్టించుకోవాలని తమరిని కోరుతున్నాం. ఏ క్షణంలోనైనా ఆ పాఠశాలలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. నూతన భవనం మంజూరు కావాలంటే ఆలస్యం అవుతుంది కాబట్టి పక్కనే ఉన్న సున్నిపెంటలో కొత్త భవనాన్ని రిపేర్ చేయించి ప్రస్తుతానికి శ్రీశైలం నుండి సుని పెంటకు బాలికలకు అక్కడ చదువుకునే విధంగా తరలించాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి.


**-యువతి చికిత్సకు రూ.3 లక్షలు.**

**-పీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేయించిన ఎంపీ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు పడుతున్న బాధితురాలికి నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అండగా నిలిచారు. గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన యువతి గాయత్రి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని వేలూరు క్రిష్టియన్ మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తండ్రి మరణించడంతో ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మధ్యలోనే చికిత్సను నిలిపివేశారు. గాయత్రి పరిస్థితిని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి బాధితురాలి కుటుంబ సభ్యులు తీసుకెళ్లగా స్పందించి ప్రధాన మంత్రి సహాయ నిధి పించి రూ.3 లక్షలు మంజూరు చేయించారు. బాధితురాలికి ఎంపీ అండ నిలవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహానందిలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 16:
మహానంది పుణ్యక్షేత్రంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అభిషేక మండపంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం పూజలు ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణ రెండో శుక్రవారం పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ముందుగా వరలక్ష్మి అమ్మవారిని ముత్తైదువులు, పూజాద్రవ్యాలతో, వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో, ఆలయ ప్రదక్షిణంగా అభిషేక మండపానికి తీసుకుని వచ్చి, అనంతరం గణపతి పూజ పుణ్యాహవాచనం, సాంగోపాంగ వరలక్ష్మి వ్రతం, తోరపూజ చేసి, అందరు కట్టుకుని ఒకరికొకరు వాయినాలు, తాంబూలాలు ఇచ్చుకున్నారు. నంద్యాలకు చెందిన ఉభయదాతలైన అవ్వారు గౌరినాథ్,సరస్వతి దంపతులు పాల్గొని, వందలాది మంది మహిళలకు స్వయంగా తాంబూలాలు, రవిక,గాజులు ఇతర సౌభాగ్య ద్రవ్యాలు ఇచ్చారు. పూజానంతరం పుష్కరిణిలో అమ్మవారిని సాగనంపారు. మహిళలచే వేద పండితులు రవిశంకర అవదాని, అర్చకుల వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు వెంకటేశ్వర్లు, మధు, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ ఆగస్టు 16:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న మూడు నెలల్లో వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆర్ఎంవో, డిప్యూటీ సూపర్డెంట్, కాంట్రాక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ ప్రభుత్వ ఆస్పటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కార్యదర్శి ప్రసాదు లు మాట్లాడుతూ 20 ఏళ్ల నుండి పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల వేతనాలు మూడు నెలలు నాలుగు నెలలు పెండింగ్ ఉంటే ఏ రకంగా డ్యూటీలు చేసి వాళ్ల కుటుంబాలను పోషించుకుంటారని గత నెల 15వ తారీకు నుండి అనేకసార్లు కాంట్రాక్టర్లు ను అడుగుతున్న వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు. తప్ప వేతనాలు వేయడం లేదని ఎక్కువ శాతం శానిటేషన్ లో ఎస్సీలు ఉన్నారు మూడు నెలల జీతాలు ఇవ్వకుంటే ఏ రకంగా బ్రతుకుతారు వాళ్ల కుటుంబాలు ఏ రకంగా పోషించుకుంటారో అధికారులే చెప్పాలని వారన్నారు ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయకపోతే సోమవారం నుండి విధులు బహిష్కరించి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, మహేష్,రమణమ్మ,, శ్యామల, సునీత, సరస్వతి,సర్వంజనేయులు, పుల్లయ్య, కిరణ్, సుబ్బమ్మ లతోపాటు హాస్పిటల్లో పనిచేసే శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మాతృభూమికి కళార్చన వేడుకలు







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16: కళారాధన సాంస్కృతిక సంస్థ ,నంద్యాల ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ ,లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు "మాతృభూమికి కళార్చన" పేరిట విద్యార్థులకు 15 రోజులుగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీల ముగింపు ఉత్సవం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్లో గురువారం రాత్రి ఘనంగా జరిగింది.

ఈ సంవత్సరం 70 అంశాల్లో పోటీలు నిర్వహించి 400 బహుమతి జ్ఞాపికలను ముగింపు వేడుకలలో అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అంద చేశారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.రవికృష్ణ నిర్వహణలో జరిగిన ఈ ముగింపు ఉత్సవంలో , శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాఘం గౌతం, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,దేశ నాయకుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ముగింపు ఉత్సవాల్ని ప్రారంభించారు. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ 23 సంవత్సరాలకు పైగా కళారాధన,నంద్యాల సాంస్కృతిక వైభవానికి చేస్తున్న కృషి ఉన్నతమైనదని ప్రశంసించారు. లయన్స్ జిల్లాగవర్నర్ గౌతమ్ మాట్లాడుతూ మాతృభూమికి కళల ద్వారా బాలలతో అర్చన చేయించడం, విద్యార్థి దశలో దేశభక్తి భావాలను పెంపొందించే మహోన్నతమైన ఆశయానికి నిదర్శనం అన్నారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ సాంస్కృతిక కళలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. దేశభక్తిని విద్యార్థులలో పెంపొందించడానికి కళారాధన చేస్తున్న కృషి ప్రత్యేకమైనదని అభినందించారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ బాలలలో సాంస్కృతిక కళల పట్ల అభిరుచిని పెంచడం చాలా అవసరం అన్నారు. ఈ యాంత్రిక కంప్యూటర్ యుగంలో బాలల్లో సృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు, తద్వారా వారి మానసిక ,వ్యక్తిత్వ వికాసానికి కళలు, క్రీడలు దోహదం చేస్తాయని కళారాధన ఈ దిశలో చేస్తున్న కృషి చేస్తున్నదని అన్నారు.కళారాధన గత 23 సంవత్సరాలుగా వేసవిలో కళాసాధన పేరిట ఉచిత లలిత కళల శిక్షణ శిబిరాలు నిర్వహించడం, ఆగస్టులో మాతృభూమికి కళార్చన పేరిట అనేక అంశాలలో పోటీలు నిర్వహించడం, సామాజిక చైతన్యం కలిగించే నాటకాలు రూపొందించి రాష్ట్ర, దేశవ్యాప్తంగా ప్రదర్శించడం, నంద్యాల ఉత్సవాలు నిర్వహించడం, కళలను, కళాకారులను ప్రోత్సహించడం ధ్యేయంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు నుండి వచ్చే సంవత్సరం ఆగస్టు వరకు కళారాధన రజోత్సవ సంవత్సర వేడుకల్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజా రామ్,కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ రాణి,డాక్టర్ పనిల్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ నిర్ణేతలుగా వివిధ పోటీలకు వ్యవహరించిన శేష ఫణి, అన్నెం శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణి, సీతమ్మ,హుస్సేన్ మియా, రబ్బానీ,, డీసీపీ శర్మ, సుజాత, నీలకంఠమాచారి, రమణమూర్తి, ప్రసాద్, శివరామిరెడ్డి లకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి బృంద నృత్యం, దేశ నాయకుల వేషధారణ పోటీలు,బహుమతులు సాధించిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## తితిదే ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఆగస్టు 16: సకల సంపదలను కలిగించి, సకల అభీష్టాలను సిద్ధింపచేసే వరలక్ష్మీ వ్రతాన్ని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, పీరుసాహెబ్ పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు రవిశర్మ హాజరైన దంపతులందరితో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఇ.రాజశేఖర్ రెడ్డి, కె.ఎల్లారెడ్డి, జి.చంద్రశేఖర్ రెడ్డి, యం. కిషోర్ రెడ్డి, కె.రఘురామి రెడ్డి, ఇ.కృష్ణారెడ్డి,మురళి, రాధిక, మహేశ్వరమ్మ , హైమావతమ్మ, మమత, కవిత, సరిత, సుధారాణి, వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా..

### 133 అడుగుల ఎత్తులో ఎగురుతున్న త్రివర్ణ పతాకం

### ఆకర్షిస్తున్న జాతీయ జెండా.!

-బర్మా నుంచి తెప్పించిన ఒరిజినల్ టేకుతో వుడెన్ ఫోల్ తయారీ

-ప్రపంచంలోనే అతిపెద్ద వుడెన్ ఫోల్ జెండా తిరుపతిలో ఏర్పాటు

-గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి చేరేందుకు అవకాశం



ఆంధ్ర ప్రగతి తిరుపతి ఆగస్టు 16: ఆధ్యాత్మిక క్షేత్రంలో దేశ భక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఆకాశమే హద్దుగా జాతీయ జెండా ఎగురుతోంది. అటు వైపుగా వెళుతున్న అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తోంది.. 133 అడుగుల ఎత్తులో వుడెన్ ఫోల్ పై ఎగురుతున్న త్రివర్ణ పతాకం అందరినీ ఆకర్షిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద వుడెన్ ఫోల్ జెండా తిరుపతి పరిసరాల్లో ఏర్పాటు కావడంతో జాతీయ జెండాను తిలకించడానికి ప్రజలు తరలివస్తున్నారు. బర్మా నుంచి తెప్పించిన ఒరిజినల్ టేకుతో ఎంతో అందంగా ప్రకృతి విపత్తులకు తట్టుకునేలా సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వుడెన్ ఫోల్ జాతీయ జెండా గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డులోకి చేరనుంది. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామానికి సమీపంలోని కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్ లో అతిపెద్ద జాతీయ జెండాను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏర్పాటు చేశారు.

## ముస్లిం జేఏసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### :కన్వీనర్ అత్తవుల్లా ఖాన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు16: నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగర్ లోని ఉస్మానియా పాఠశాల నందు ఈ నెల 18వ తేదీ అనగా ఆదివారం ఉదయం 10.30 గంటలకు నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఈ ఎన్నికల తరువాత జిల్లా వ్యాప్తంగా జేఏసీ విస్తరిస్తామని కన్వీనర్ అత్తవుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కో కన్వీనర్ గన్ని కరీం మాట్లాడుతూ నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిజాయితీగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నంద్యాల పట్టణంలోని అన్ని ముస్లిం జమాతుల ప్రతినిధులు మత పెద్దలు కమ్యూనిటీ పెద్దలు ముస్లిం సంఘాలు నాయకులు ముస్లిం అసోసియేషన్ల నాయకులు పాల్గొని ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోని మంచి నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి ఇద్రిస్ షేక్.సభ్యులు షేక్.మహబూబ్ బాషా సుహైల్ రానా ముల్లా ఖాజా హుస్సేన్. జుబేర్ పుణ పాల్గొన్నారు.




## వైద్యులపై దాడులను వెంటనే అరికట్టాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం. ఇటీవలి కాలంలో అర్ధరాత్రి అర్ధరాత్రి అనకుండా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులపై దాడులు జరగడం చాలా బాధాకరమైన విషయమని అలాగే కలకత్తాలో జూనియర్ వైద్యురాలిని అతి దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమైన చర్యని దీనిని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నంద్యాల పట్టణ కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సురేష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేశ్వరావు ప్రచార కార్యదర్శి యాకూబ్ తదితరులు మాట్లాడుతూ వైద్యులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అన్ని జిల్లాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని వేళకాని వేళలో ప్రజలకు సేవలందిస్తున్న వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ గ్రామీణ వైద్యులు నాయకులు రమేష్ రావు మజీద్ నయీమ్ సోహైల్ మధు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## ఏపీలో పలువురు ఐపీఎస్ లకు స్థానచలనం

అమరావతి,ఆంధ్ర ప్రగతిఆగస్టు 16: ఏపీలో ఉన్నతాధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. నేడు మరికొందరు ఐపీఎస్ లను ప్రభుత్వం బదిలీ చేసింది. అనంతపురం జిల్లా ఎస్పీగా పి.జగదీశ్, ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్ గా కేవీ మురళీకృష్ణ, విజయవాడ డీసీపీగా కేఎమ్ మహేశ్వర్ రాజు... గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్లుగా గరుడ్ సుమిత్ సునీల్, సునీల్ షరాన్... గుంతకల్ ఎస్పార్పీగా రాహుల్ మీనా (రైల్వే పోలీస్), ఇంటెలిజెన్స్ ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్, చింతూరు ఏఎస్పీగా పంకజ్ కుమార్ మీనా, పార్వతీపురం ఎస్డీపీవోగా అంకిత మహావీర్ లను బదిలీ చేశారు. సత్య ఏసుబాబును డీజీపీ

## బహిరంగంగా మద్యం సేవించే 23 మందిపై కేసులు నమోదు.

### -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరీదులలో నాటు సారాయిపై విశ్రుత దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 03 కేసులు నమోదుచేసి 40 లీటర్ల సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది. మరియు 05 డిపిఎల్ కేసులు నమోదు చేసి 18.00 లీటర్ల అక్రమ మద్యం స్వాదినం చేసుకోవడంతో పాటు ఒక ఎన్ డి పి ఎల్ కేసు నమోదు చేసి సుమారు 14 (90 %ఎశ్రీ%) కర్ణాటక మద్యం స్వాదినం చేసుకోవడం జరిగింది.నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో గల అదికారులు వారి సిబ్బంది సహాయంతో ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా బహిరంగంగా మద్యం సేవించే 23మందిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలిసింగ్ లో బాగంగా పై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎవరైన చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడిన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాహనదారులు ట్రాఫిక్ రోడ్డు భద్రత నిభందనలు పాటించాలని తెలియాయజేశారు.

## తుంగభద్ర డ్యామ్ గేటు మరమత్తులు ప్రారంభం



అమరావతి,ఆంధ్ర ప్రగతిఆగస్టు 16: కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో ఇటీవల కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అత్యంత సాహసంతో కూడిన ఈ తాత్కాలిక గేటు ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది సక్సెస్ అయితే.. దేశ ఇంజినీరింగ్ చరిత్రలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కాబోతోందని అంటున్నారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా.. 75 టన్నుల బరువు ఉన్న ఈ తాత్కాలిక గేటు ఐదు దశల్లో అమర్చేందుకు ప్లాన్ చేశారు. మొదటి దశలో నాలుగు అడుగుల ఎత్తులో మూడు యూనిట్లను ఒకదానికొకటి అతికించి అమర్చనున్నారు. జిందాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రెండు క్రేన్ల సాయంతో 60 అడుగుల వెడల్పు.. 20 అడుగుల ఎత్తులో తాత్కాలిక గేటు అమర్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన విడివిడి భాగాలను డ్యామ్ దగ్గరకు తీసుకురాగా.. ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. తాత్కాలిక గేటును అమర్చే క్రమంలో సుమారు 20 అడుగుల నీటిలోకి క్రేన్ ద్వారా నిపుణులను పంపారు. కానీ.. నీటి ప్రవాహం కారణంగా పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పనులు నిలిపివేశారు. అయితే.. ఇంజినీరింగ్ బృందం చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుంగభద్ర డ్యామ్ నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక.. తుంగభద్ర డ్యామ్ నుంచి ఇప్పటికే 70 టీఎంసీల నీరు వృథాగా కిందికి వెళ్తోంది. తుంగభద్ర డ్యామ్ దిగువన ఉన్న సుంకేసుల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులన్నీ ఇప్పటికే నిండిపోవడంతో వందల టీఎంసీల వరద నీరు సముద్రం పాలవుతోంది. దానికి అడ్డుకట్ట వేసే క్రమంలో ఇంజినీరింగ్ నిపుణులు పెద్ద సాహసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి.. తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటును అమర్చడం చాలెంజింగ్ విషయం.